# యూదా వ్రాసిన లేఖ

యేసు క్రీస్తు సేవకుడు, యాకోబు సోదరుడు అయిన టువంటి యూదా,
తండ్రియైన దేవుని ద్వారా పిలువబడి, ప్రేమింపబడి, యేసు క్రీస్తులో భద్రం చేయబడిన వారికి వ్రాయున దేమనగా:
[2]దేవుని అనుగ్రహం, శాంతి, ప్రేమ మీకు సమృద్ధిగా లభించునుగాక!

### దుర్బోధకులు

[3]ప్రియమిత్రులారా! మనమందరము కలిసి పంచు కొంటున్న రక్షణను గురించి మీకు వ్రాయాలని పించింది. కాని మరొక విషయాన్ని గురించి వ్రాయటం చాలా ముఖ్యమనిపిస్తోంది. అదేమిటంటే దేవుడు తన పవిత్రులకు అప్పగించిన సువార్తలో ఏ మార్పు రాకుండా మీరు పోరాడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.
[4]కొందరు దుర్బోధకులు మీలో రహస్యంగా చేరి ఉన్నారు. వీళ్ళు శిక్షింపదగిన వాళ్ళని చాలా కాలం క్రిందటే లేఖనాల్లో వ్రాయబడింది. వీళ్లు దేవుణ్ణి వ్యతిరేకించువారు. వీళ్ళు దైవానుగ్రహాన్ని ఉపయోగించు కొంటూ అవినీతిగా జీవిస్తారు. వీళ్ళు మన ఏకైక ప్రభువు, పాలకుడు అయిన యేసు క్రీస్తును నిరాకరిస్తూ ఉంటారు.
[5]మీకీ విషయాలన్నీ తెలుసు. అయినా కొన్ని విషయాలు జ్ఞాపకం చెయ్యాలని అనుకొంటున్నాను. ఈజిప్టు దేశంలో బానిసలుగా ఉండిన తన ప్రజలకు, ప్రభువు స్వేచ్ఛ కలిగించాడు. కాని ఆ తర్వాత వాళ్ళలో విశ్వాసం లేని వాళ్ళను నాశనం చేసాడు.
[6]తమ తమ స్థానాలను, అధికారాలను వదిలిన దేవదూతలను దేవుడు చిరకాలపు సంకెళ్ళతో అంధకారంలో బంధించి ఉంచాడు. చివరిరోజుదాకా అదేవిధంగా బంధించి ఉంచుతాడు.
[7]సొదొమ, గొమొఱ్ఱా పట్టణాల ప్రజలు, వాటి పరిసర పట్టణాల్లోని ప్రజలు లైంగిక అవినీతికి, అసహజమైన లైంగిక సహవాసాలకు లోనైపోయ్యారు. అందువల్ల వాళ్ళు శాశ్వతమైన మంటల్లో శిక్షనను భవించారు. తద్వారా ఈ సంఘటన కూడా ఇతరులకు నిదర్శనంగా నిలిచిపోయింది.
[8]వాళ్ళలాగే కలలుగనే ఈ దుర్బోధకులు తమ శరీరాల్ని మలినం చేసికొంటూ, అధికారాన్ని ఎదిరిస్తూ, దేవదూతల్ని దూషిస్తూ ఉంటారు.
[9]కాని ప్రధాన దేవదూత అయిన మిఖాయేలు కూడా తాను మోషే దేహం విషయంలో వాదించినప్పుడు ఆ సాతాన్ని నిందించలేదు. వాణ్ణి దూషించ లేదు. అతడంత ధైర్యం చెయ్యలేకపో య్యాడు. ఆ సాతానుతో, "ప్రభువు నిన్ను గద్దిస్తాడు" అని మాత్రం అన్నాడు.
[10]ఈ దుర్బోధకులు తమకర్థం కాని విషయాన్ని గురించి దూషిస్తూ మాట్లాడుతారు. తెలివిలేని లౌకికంగా అర్థంచేసికొంటారు. పశువుల్లా వీటి ద్వారా నశించిపోతారు.
[11]వీళ్ళు కయీను మార్గాన్ని అనుసరించారు. లాభం కోసం బిలాము చేసిన తప్పునే చేసారు. కోరహువలె తిరుగుబాటు చేసి అతనిలాగే నశించిపొయ్యారు. వీళ్ళకు శ్రమ కలుగుగాక!
[12]వీళ్ళు మీరు చేసే సమాజ విందుల్లో ఏ మాత్రం సిగ్గు లేకుండా పాల్గొంటారు. తమ కడుపులు బాగా నింపుకొంటారు. గాలికి ఎగిరే నీళ్ళులేని మేఘాల్లాంటి, ఫలమివ్వని ఎండిన వృక్షం లాంటి వాళ్ళు. వ్రేళ్ళు పెకిలింపబడి రెండు సార్లు చనిపోయిన వృక్షం లాంటి వాళ్ళు.
[13]అవమానమనే నురుగు కక్కే సముద్రపు కెరటాల్లాంటి వాళ్ళు. ఆకాశంలో గతితప్పి తిరిగే నక్షత్రాల్లాంటి వాళ్ళు. వారి కోసం దేవుడు గాఢాంధకారాన్ని శాశ్వతంగా దాచి ఉంచాడు.
[14]ఆదాము తర్వాత ఏడవ వాడైన హనోకు వీళ్ళను గురించి ఈ విధంగా ప్రవచించాడు: "అదిగో! ప్రభువు వేలకొలది పరిశుద్ధులతో కలిసి వస్తున్నాడు.
[15]వచ్చి అందరిపై తీర్పు చెపుతాడు. దుర్మార్గపు పనులు చేసే అవిశ్వాసుల్ని, తమకు వ్యతిరేకంగా చెడు మాట్లాడే పాపుల్ని శిక్షిస్తాడు."
[16]ఈ దుర్బోధకులు సణుగుతూ తప్పు లెంచుతూ ఉంటారు. తమ దుర్వ్యసనాలు తీర్చు కొంటూ, ప్రగల్భాలు చెప్పుకొంటూ తమ లాభం కోసం ఇతర్లను పొగడుతూ ఉంటారు.

### హెచ్చరికలు, ఉపదేశాలు

[17]కాని ప్రియమిత్రులారా! మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క అపొస్తలులు చెప్పిన ప్రవచనాల్ని జ్ఞాపకం ఉంచుకోండి.
[18]"చివరి రోజుల్లో దేవుణ్ణి దూషించే వాళ్ళు తమ దుర్వ్యసనాలు తీర్చుకొంటూ వస్తారు" అని అపొస్తలులు చెప్పారు.
[19]వాళ్ళు ప్రస్తావించిన ఈ దుర్బోధకులే మిమ్మల్ని విడదీస్తారు. ఈ దుర్బోధకులు పశువుల్లా ప్రవర్తిస్తారు. వీళ్ళలో దేవుని ఆత్మ ఉండదు.
[20]కాని ప్రియమిత్రులారా! మీలో ఉన్న విశ్వాసం అతిపవిత్రమైనది. దానితో మిమ్మల్ని మీరు అభివృద్ధి పరుచుకోండి. పవిత్రాత్మ ద్వారా ప్రార్థించండి.
[21]దేవుని ప్రేమను వదులుకోకండి. మీకు నిత్యజీవం ఇచ్చే మన యేసు క్రీస్తు ప్రభువు దయకొరకు కాచు కొని ఉండండి.
[22]సంశయాలున్న వాళ్ళపట్ల కనికరం చూపండి.
[23]మంటల్లో పడబోయే వాళ్ళను

బయటకు లాగి కాపాడండి. దుర్నీతిలో మలినమైన
దుస్తుల్ని వేసుకొన్న వాళ్ళ పట్ల మీకు అసహ్యము,
భయము కలిగినా వాళ్ళ పట్ల కనికరం చూపండి.
24 ఆ దేవుడు క్రిందపడకుండా మిమ్మల్ని కాపాడ
గలడు. మీలో ఏలోపం లేకుండా చేసి తేజోవంతమైన
తన సమక్షంలో నిలుపుకొని ఆనందాన్ని కలిగించ
గలడు. అలాంటి ఆయనకు 25 మన రక్షకుడైనటువంటి
ఏకైక దేవునికి, మన యేసు క్రీస్తు ప్రభువు ద్వారా
గొప్పతనము, తేజస్సు, శక్తి, అధికారము, భూత
భవిష్యత్ వర్తమాన కాలాలలో లభించుగాక! ఆమేన్.